
# మాగాయి టెంక

## కాళీపట్నపు కృష్ణారావు





ఉదయాన్నే బయలుదేరాడు శేఖరం. రెండు బార్ల పొద్దెక్కింది. పొలం నుంచి తిరిగి వస్తున్నాడు.

మెట్టు ఎక్కబోతుండగా అతని దృష్టి రామమందిరం వద్ద ఆగుతున్న ప్రభుత్వ వాహనం మీద పడింది. ఇదివరకలాంటి వాహనాన్ని చూస్తే యమ మహిషాన్ని చూసినట్టు భయపడేవాడు.

ఆ మహిషం దూరంగా వుండడం వల్ల అందులోంచి దిగుతున్న యముడ్ని గాని, అతని పరివారాన్నిగాని సరిగా గుర్తించలేకపోయాడు.

మునుపయితే పరుగెత్తివెళ్ళి ప్రత్యుద్ధానం చేసి, షోడశోపచారాలు చేసి శాంతపరచి వచ్చేవాడే.

ఇప్పుడా అవసరం అతనికి లేదు. కరణం మాజీ కరణం అయి సుమారు నాలుగేళ్ళు కావస్తున్నది.

ఆ వచ్చింది ఎవరైతే తనకేం...? అనుకుంటూ ఇంట్లో కెళ్ళి స్నానం వగయిరాలు పూర్తిచేసుకుని ఇవతలకు వచ్చేడు.

"దండాలుబాబూ" అంటూ ముసలి తలయారి వాకిట్లోంచి చేతులెత్తాడు. శేఖరం ఆ దండాన్ని అందుకుంటూ ఇవతల కొచ్చాడు.

"బాబూ విన్నోపాలి రమ్మంతన్నారు" అన్నాడు తవిటప్పడు.

"ఎందుకు...?" అన్నాడు శేఖరం.

"ఎందుకో తెల్దు."

"ముద్దకేనా...?" చేత్తో భోజనాన్ని సూచిస్తూ కసిగా అన్నాడు శేఖరం.

"ఏ దానికో - ఓ పాలి కనపడి ఎల్లమన్నారు" తనవల్లే తప్పు జరుగుతున్నట్టన్నాడు తవిటప్పడు.

"కుదరదని చెప్పకపోయావా?" అన్నాడు శేఖరం. అన్నాడేగాని అతని మనసు విసవిసలాడింది.

శేఖరం సంగతి బాగా ఎరిగిన తవిటప్పడు ఓ క్షణం ఆగి నసుగుతూ అన్నాడు.

"ఎప్పుడో సూసిన మొకం నాగుంది బాబూ. లోగడోపాలి డీ.టీ. చేసినట్టున్నాడు. ఇప్పుడెమ్మార్వో ఏదో అయ్యుంటాడు."

"అవొచ్చురా... కాని ఇంట్లో పరిస్థితో."

"నానప్పుడే అన్నాను బాబూ, ఉజ్జోగం వొగ్గిపోయినా ఉడకెయ్యడాలు, వొగ్గవెటముకొని ఆరయ్యిని టెంక బలిసి అయ్యేవీ కుదరవు. పెద్దమ్మగారు లెగిసి పొయ్యి కాడికెల్లలేరు. సిన్నమ్మగారు కష్టం బడ్డ మడిసని సెప్పినాను. సెప్పినా... ఆ ఎమ్మార్వో ఒగ్గనేదు. పోనీ ఒకసారి పిలువుమన్నాడు."

ఇంక తప్పదన్నట్టు శేఖరం బయలు దేరాడు. ప్రభుత్వం గ్రామోద్యోగుల వ్యవస్థ నైతే రద్దు చెయ్యగలిగింది కాని, వాళ్ళ అవసరాన్ని గాని, ప్రజలకు వాళ్లతో వుండే అవసరాన్ని గాని ఈనాటికీ రద్దు చేయలేకపోయింది. పూర్వం అధికార్లూ, ప్రజలూ హడలు గొట్టించి ఏ ఏ పన్లు చేయించుకునే వారో ఇప్పుడు బతిమాలీ బామాలీ ఒకటికి రెండులంచమిచ్చిచేయించుకుంటున్నారు.

శేఖరం మందిరం చేరగానే అక్కడున్న రైతుల పలకరింపుల, నమస్కార ప్రతి నమస్కారాలు అరై, విలేజి అసిస్టెంటుల ఆహ్వానము విన్న యమ్మార్వో కాగితాల్లోంచి తలెత్తేడు. శేఖరాన్ని అంచనావేస్తున్నట్టు ఆపాద మస్తకం చూసి... నవ్వుతూ...

"రావోయ్ బాబూ... రా" అంటూ అక్కడున్న ఓ కుర్చీ చూపించాడు.

"పోల్చావా"? అంటూ ఓ సారి నవ్వాడు యమ్మార్వో.


"క్షమించాలి సరిగాగుర్తించలేకపోయాను" అన్నాడు శేఖరం.

"సర్లే... మీ నాన్నగారూ- అమ్మగారూ......"

"ఆ... ఆ... వున్నారు తిరుగాడుతున్నారు."

పాత జ్ఞాపకాలు తిరగతోడుకున్నాక యమ్మార్వో అసలు విషయానికొచ్చేడు.

"మరేం లేదు మేం బుడగొట్లపాలెం వెళ్ళాలి. అక్కడేవో పిటిషన్లు ఎంక్వయిరీ పడింది. రాక తప్ప లేదు" అని నవ్వుతూ... పూర్వం అయితే చెప్పకో




నఖ్ఖరలేకపోయేది. ఇప్పుడు మా పని వారాలబ్బాయ్ వ్యవహారమైపోయింది'' అన్నాడు ఎం.ఆర్.ఓ.

చేసిన సూచన అవగాహన అయీ ఊరుకున్నాడు శేఖరం.

''వాళ్లైతే అక్కడే ఏదో వాళ్ల పాట్లు వాళ్ళు పడతారట. మరి నేను మాత్రం మీకు శ్రమ ఇవ్వక తప్పలేదు. నాకోసం ప్రత్యేకించి ఏమీ అక్కర్లేదు'' అంటూండగా ఆర్తై ''సర్ రడీ బయలుదేరుదామా?'' అంటూ వచ్చి అక్కడున్న ఫైల్సు అన్నీ దొంతరేసేడు. ఆ దొంతర పట్టుకుని బయటకొచ్చి జీపు డ్రయివరు కిచ్చేడు.

డ్రయివరు జీపు స్టార్టు చేసి గుమ్మం ముందుకు లాగించి తెచ్చి ఎక్కొచ్చు అన్నట్టుగా నిలిపాడు.

యమ్మార్వో లేచి మెల్లగా ''అమ్మగారు మాగాయి పెడుతున్నారు కదూ'' అన్నాడు.

ఆ ప్రశ్నకు ఏం జవాబివ్వాలో తెలియక అయితే అన్నట్టు తలూపుతూ ప్రశ్నార్థకంగా చూసేడు శేఖరం.

''మజ్జిగలో మాగాయి టెంకలేసి కసిన్ని బచ్చలాకులు దండీగా వేసి పులుసు వండించవోయ్... చాలు... మరేం అక్కర్లేదు. వస్తానూ'' అంటూ తొందరగా కదలి అడుగులు వేసుకుంటూ జీపెక్కి కూర్చున్నాడు.

శేఖరం అతని వంక అయోమయంగా చూసి ఇంటి ముఖం పట్టేడు.

పెరటింట్లో వంట చేస్తున్న సావిత్రిని పిలిచి ''ఔనూ... బచ్చలాకులు దొరుకుతాయా?'' అన్నాడు శేఖరం.

''ఆమె కందిపచ్చడి రుబ్బుతూ అక్కడి నుంచే ''ఏం ఎందుకుటా?'' అంది.

''ఆ...హా... దొరుకుతాయా?'' అంటూ ఆమె దగ్గరగా వెళ్ళి ఓ పీట వాల్చుకు కూర్చున్నాడు.

''మన వాళ్ల దొడ్లోనే వున్నాయి కదా'' అన్నది సావిత్రి.

''పుల్లని మజ్జిగ మనింట్లోనేవుంది కదా'' అన్నాడు శేఖరం.


సావిత్రమ్మ అర్థమౌతోందన్నట్టు చిరునవ్వు నవ్వుతోంది.

''మరి మాగాయి టెంకలేమైనా వున్నాయా?''

''వున్నాయి కాని, ఎవరా నెల తప్పిన మనిషి'' అంది సావిత్రి. అన్నాక అక్కడే వున్న అత్తగార్ని చూచి నాలిక్కరుచుకుంది.

''ఎవరైతే ఏంలే జిహ్వాకోరుచిట... వండక తప్పదు. ఒంటి గంటకొస్తారు తినే పెద్దమనిషి'' అంటూ లేచాడు శేఖరం.

లక్షణంగా పీట మీద మఠం వేసుకుని విస్తరి ముందు




# (అ)ద్వితీయం

''నాన్నా! నాకు కొత్త పుస్తకాలు కావాలి'' అన్నాడు ఏడోక్లాసులోకి వచ్చిన శంకర్ ఏడుపు మొహం పెట్టి.

''ఎందుకోయ్ దండుగ! అన్నయ్య పుస్తకాలు వున్నాయిగా! అవి ఏడు ఈ యేడు! వచ్చే ఏడు చూద్దాంలే'' అన్నాడు శివరావు.

''ప్రతి యేడు యిల్లాగే అంటున్నావు'' అన్నాడు శంకర్.

''ఫో, అవతలికి ఫో వెధవా! అసలే స్ట్రైక్‌లో రెండునెలల జీతం పోయి నేనేడుస్తుంటే, నీ గొడవేమిటి మధ్య'' విసురుగా లేచాడు శివరావు.

నెమ్మదిగా తల్లిదగ్గర చేరాడు శంకర్, ''ఏమిటమ్మా! ప్రతి ఏడాది నాకే పాత పుస్తకాలేనా? కొత్త పుస్తకాలు కొనరా ఎప్పుడూ ఇంక?'' ప్రశ్నించాడు జాలిగా.

తల్లి వాణ్ణి దగ్గరికి తీసుకుని, ''చూడు నాన్నా! అన్నయ్య లాస్ట్ యియర్ సెవెన్త్ చదివాడు, వాడి పుస్తకాలు బాగానే వున్నాయి గదా! ఈ యేడాది అవి నీకు పనికొస్తాయి. మళ్ళీ అవే పుస్తకాలు కొని డబ్బు వేస్ట్ చేయడం ఎందుకు? ఆ డబ్బు వేరే యింకే పనికైనా ఉపయోగించుకోవచ్చు కదా!'' అని బుజ్జగించి చెప్పింది.

శంకర్ మౌనంగా వెళ్ళిపోయాడు. కాని వాడి మనస్సు బాధ పడుతూనే వుంది. ఎప్పుడూ తన కన్నీ పాతవే. అన్నయ్య ఆడుకున్న బొమ్మలే తను ఆడుకున్నాడు, అన్నయ్య వేసుకున్న బట్టలే తను వేసుకున్నాడు. కొత్త పండగ వచ్చినా తనకి కొత్త బట్టలు వుండవు- అన్నయ్యేమో రోజు రోజుకీ పర్వతంలా ఎదిగిపోతున్నాడు, అవన్నీ తన కట్టే పెట్టేస్తున్నారు. ప్రతి యేడాది క్లాసులో అందరు చక్కగా కొత్త పుస్తకాలు కొనుక్కోవడం, మంచి మంచి అట్టలు వేసుకోవడం పేర్లు వ్రాయించుకోవడం. తనకేమో అన్నయ్య పేరున్న పుస్తకాలే అన్నీ! చివరికి స్కూల్లో తనకి సెకండ్ హాండ్ శంకర్ అని పేరు కూడా పెట్టేశారు.


అయ్యో! అనకూడదు గాని- ఈ అన్నయ్య లేక

కూర్చున్నాడు యమ్మార్వో. పక్కనే కూర్చున్నాడు శేఖరం కూడా. అత్తగారి పర్యవేక్షణలో కోడలు వడ్డిస్తోంది. పప్పు అన్నం కలుపుతూనే విశాలంగా కుదవ చేసుకున్నాడు యమ్మార్వో. దాని నిండుగా పులుసు పోయించుకుని ముందుగా బచ్చలాకులన్నీ ఆప్యాయంగా ఏరుకు తిన్నాడు. వంకాయి కూర అన్నంలోనూ, కంది పచ్చడీ అన్నంలో కూడా చాలినంత పులుసు పోయించుకుని తాపీగా తిన్నాడు.

భోజనం దగ్గర గృహస్తు కాస్త వేగరి. ఎన్ని బ్రేకులు వేసుకుందామన్నా పెద్దాయనతో సమగతిని తినలేక పోతున్నాడు.

భోజనమంతా అయ్యాక కూడా పెద్దాయన మాగాయి టెంకల్ని విడిచిపెట్టడం లేదు. విస్తట్లో టెంకల్ని చెండుకు తింటూ గృహస్తు తల్లితో అన్నాడు.

''అమ్మా! అబ్బాయి లాంటి వాళ్ళకు మేమంటే చాలా కోపం... ఎందుకో తెలుసా. వీళ్ళీ ఉద్యోగాల్లో వున్నంతకాలం వీళ్ళని ఈ మాగాయి టెంకల్ని నేనిప్పుడు చెండుకు తిన్నట్టే చెండుకు తిన్నాము. వీళ్ళా తక్కువ జీతగాళ్ళు. పాపం... ఎక్కడి నుంచి తెస్తారు? అంచేత వీళ్ళు ప్రజల్ని చెండుకు తెచ్చి, తామింత తిని మాకింత పెట్టేవాళ్ళు. వీళ్ళు లోకం దృష్టిలో నేరస్తు లయ్యారు. ప్రభుత్వం వీళ్ళ వ్యవస్థను రద్దుచేసింది. వీళ్ళ చేత ఈ సమస్త పాపాలూ చేయించిన మేమంతా హాయిగా మా ఉద్యోగాలు చేసుకుంటున్నాము. అంచేత - మనుషులకు కృతజ్ఞతైనా లేదే - అని వాళ్లకు కోపం... అయితే, కృతజ్ఞతన్నది ఇప్పుడెక్కడుందమ్మా? నాకు ఇద్దరు కొడుకులు. ఇద్దరు కోడళ్ళు వాళ్ళకు నలుగురు పిల్లలు. ఈ అందరూ నేను కట్టించిన ఇంట్లోనే వున్నారు. కొడుకులకు మంచి చదువులే చెప్పించాను. వాళ్లు




హాయిగా ఉద్యోగాలు చేసుకుంటూ జీతాలు తెచ్చుకుంటున్నారు. వాళ్ళ ఖర్చులు వాళ్ళు పెట్టుకుంటున్నారేగాని, ఇంటి ఖర్చులకు ఒక్క పైసా కూడా ఇవ్వరమ్మా. నేనూ అడగను. అయితే నా కోడళ్లకు నా సంపాదనే కావాలి. నా సుఖం వారి కక్కర్లేదు. నేను స్వీటు తింటే షుగరు జబ్బు వస్తుందట. ఉప్పు తిన్నా - కారం తిన్నా బీ.పీ. వస్తుందట. అంచేత ఏదీ తిననివ్వరు.

నాకే జబ్బూ ఇంకా రాలేద్రా అంటే - వచ్చేస్తే ఏం చేస్తాం? అంటారు.

''నా ఆరోగ్యం ఇంకా బాగుంది. కాలూ - చెయ్యి - ఆడుతున్నది. అయినా నాకే రోగమో వస్తే నా కింద వాళ్ళు చెయ్యవలసి వస్తుందని వాళ్ళ భయం. నా ఇల్లూ, నా సంపాదనా, నాకు రాబోయే గ్రాట్యుయిటీ, నా ఆస్తే వాళ్ళకు ముఖ్యం. నేను తిన్నానో, లేదో... కేంపుకెళితే పస్తున్నానో... పలహారాలు చేశానో వాళ్ళకక్కర్లేదు. నా ఇష్టా ఇష్టాలతో వారికి నిమిత్తం లేదు. నా డబ్బుతో నేను పెట్టుకున్న వంట మనిషి చేత నా కిష్టం లేని నానా గడ్డీ వండించి నా చేత తినిపిస్తున్నారు నా కోడళ్ళు. చెప్పాను కదమ్మా అది వచ్చిపోయి మూడేళ్ళు. ఇవాల్టికి సరిగ్గా మూడు సంవత్సరాల రెండు నెల్ల ఐదు రోజులయింది. నాటికి నేడు తిన్నానమ్మా మీ ఇంట కడుపు నిండా అన్నం!'' అంటూ ఆవిడ్ని గుర్తు చేసుకుని కన్నీరు కార్చాడు ముసలి యమ్మార్వో.

పోయినా భాగుండును. అప్పుడు నాకన్నీ చక్కగా కొత్తవే కొంటారు- అని కూడా అనుకోకపోలేదు శంకర్. (బహు సుకుమార స్వభావులైన పసిపిల్లల మనస్సుల లోపలి పొరల లోతులలోని, చెప్పరాని ఒక మహా రహస్యాన్ని బట్టబయలు చేసినందుకు, గత వర్తమాన ఆగామి సర్వ కాలములలోని పిల్లలు నన్ను శాశ్వతంగా క్షమింతురు గాక!)

ఎలాగో అలాగ, ఆ పుస్తకాల తోటే ఆ ఏడాది కూడా వెళ్ళేశాడు శంకర్. శలవల్లో తల్లితండ్రులతో కలిసి వసంత్, శంకర్; చిన్న మేనమామ పెళ్ళికి వెళ్లారు. పెళ్ళిలో హడావిడిగా అంతా వసంత్‌దే! శంకర్ ఎవరితో మాట్లాడకుండా మూగిలా ఎప్పుడూ ఓ మూల కూర్చునేవాడు. మళ్ళీ స్కూళ్ళు తెరిస్తే, మళ్ళీ తనకి పాత పుస్తకాలే గతి అన్నది వాడి మనస్సులోని దిగులు- అని తండ్రి గమనించలేదు గాని, తల్లి గమనించింది.

''శంకర్‌కి మాటలు రావు, శంకర్‌కి మాటలు రావు'' అని పెద్ద మేనమామ కూతురు, ఐదో క్లాసు చదువుతన్న సత్యభామ శంకర్‌ని ఏడిపించసాగింది. సత్యభామ తండ్రి మాటల్లో అందుకుని, వసంత్‌తో ''ఏరా! గడుగ్గాయ్! మా అమ్మాయిని చేసుకుంటావా?'' అని అడిగాడు. ''అదెప్పుడూ నా కోడలే'' అని భార్య అంటుండగా శివరావు అందుకున్నాడు, ''ఊరికే అంటే చాలదు, కట్నం బోలెడంత ఇవ్వాల్సి వుంటుంది''. ''నే వచ్చినా యివ్వను'' అని నవ్వసాగాడు సత్యభామ తండ్రి.

''ఎవరు ఏమైనా ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదు'' అమాంతం పెద్ద గొంతుతో అందుకున్నాడు శంకర్. అంతా ఆశ్చర్యపోయారు. ఈ మూన్నాళ్ళల్లో వాడు మాట్లాడిన మొదటి మాట అది. ''ఏరా! ఎందుకు వీల్లేదు?'' అడిగింది తల్లి.

''నాకది నచ్చలేదు.'' సమాధానం.

''సిక్కాదోయ్ ముండా! అన్నయ్య కిస్తారు గాన్ని'' అన్నాడు శివరావు నవ్వుతూ.

''అందుకె వీల్లేదంటున్నది. వాడు చేసుకున్న ఏడాదికి నా మొహానే కొడతారుగా దాన్ని'' అంటూ అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయాడు శంకర్.



తరవాతేం జరిగిందో తెలియదు కాని, ఆ యేడాది నుంచీ శంకర్‌కి కూడా కొత్త పుస్తకాలు, కొత్త బట్టలు కొనసాగాడు శివరావు.